క్లుప్తంగా

డీఎస్పీ తుల శ్రీనివాస్ బదిలీ



సూర్యాపేట క్రైం : నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌చార్జిగా, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా జిల్లాలో సుదీర్ఘకాలం సేవలు అందించి ఇటీవల డీఎస్పీగా పదోన్నతి పొందిన తుల శ్రీని వాస్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఈయనను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీగా బదిలీ చేస్తూ సోమవారం డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నూతనకల్‌లో రాస్తారోకో నిర్వహిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

నూతనకల్ : వర్షాలు, వరద కారణంతో నష్టపోయిన రైతులను, ప్రజలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, సహాయ కార్యదర్శి దేసోజు మధు, సామ నర్సిరెడ్డి, వీరబోయిన నరేష్, పిడమర్తి భరత్, భూపాల్‌రెడ్డి, మున్నా అశోక్, వీరమల్లు, చీమల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఐకి సన్మానం



సీఐ శివశంకర్‌ను సన్మానిస్తున్న సమాచార హక్కు సమితి సభ్యులు

నాగారం : నాగారం సర్కిల్ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సీఐ శివశంకర్‌ను సోమవారం సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సీఐను సన్మానించిన వారిలో ఎసమాచార హక్కు వికాస సమితి నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల సురేందర్‌రెడ్డి, కార్యదర్శి చిత్తలూరి యాదగిరి, మండల అధ్యక్షుడు తీగుళ్ల ప్రశాంత్, సభ్యులు కన్నెబోయిన శ్రవణ్, కడారి ప్రశాంత్‌రెడ్డి, చిరిక నరేందర్ రెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నియామకపత్రం అందిస్తున్న వెంకట్‌యాదవ్

భానుపురి : యాదవ విద్యావంతుల వేదిక నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. జిల్లా అధ్యక్షుడిగా జటంగి వీరస్వామి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ముద్ద భిక్షపతి యాదవ్, కోశాధికారిగా బోయిని మల్లికార్జున యాదవ్, సహాయ కార్యదర్శిగా ముంతె బోయిన సైదులు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా మంగదుడ్ల వీరన్న యాదవ్, గౌరవ అధ్యక్షుడిగా శీల యాదగిరి యాదవ్ ఎన్నికయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చలగాని వెంకట్ యాదవ్ సమక్షంలో ఇటీవల సూర్యాపేటలో జరిగిన సమావేశంలో నియామకపత్రాన్ని అందుకున్నారు. నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

సూర్యక్షేత్రంను సందర్శించిన సిద్దిపేట జిల్లా వాసులు



సూర్యక్షేత్రంలో సిద్దిపేట జిల్లా వాసులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యనారాయణస్వామి క్షేత్రంను సోమవారం సిద్దిపేట జిల్లా వాసులు సందర్శించారు. రాష్ట్రంలో ఏకైక సూర్యక్షేత్రం ఇక్కడే ఉండటంతో క్షేత్రాన్ని సందర్శించినట్లు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని లాల్‌కమాన్‌కు చెందిన వైశ్య ఫ్యామిలీస్ అసోసియేషన్ సభ్యులు చెప్పారు. ఈ సందర్భంగా క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, క్షేత్ర అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాలశర్మ, సిద్దిపేట వాసులు అనితానాగరాజు, జూలూరి జగదీశ్వర్, ఉప్పల రాజు, శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, సురేష్, నాగరాజు, శ్రీనివాస్, రమేష్, ప్రశాంత్, శేఖర్, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలికి నివాళి

మద్దిరాల : మండల కేంద్రానికి చెందిన బీజేపీ మండల నాయకుడు వడ్లాణం కిరణ్‌కుమార్ నానమ్మ వడ్లాణం ఉత్తరమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో మృతురాలి చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, యోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య సోమవారం నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, జిల్లా నాయకులు వడ్లాణం యతిరాజరావు, జలగం అచ్చయ్యగౌడ్, బొమ్మెర వెంకన్న ఉన్నారు.

మారిన పాఠశాలల రూపురేఖలు

- మన ఊరు–మన బడి పథకంలో సమకూరుతున్న మౌలిక వసతులు



పెయింటింగ్స్ వేసిన చివ్వెంల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల



పాఠశాలలో ఏర్పాటు చేసిన డ్యుయల్ డెస్క్ బెంచీలను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

చివ్వెంల : విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు–మన బడి పథకం కింద ప్రభుత్వం మౌలిక వసతులు, సదుపాయాలను కల్పిస్తోంది. దీంతో చివ్వెంల మండల పరిధిలోని పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టి కొత్తవాటిలా మార్చేశారు. గతంలో ఉన్న పాఠశాలలకు ప్యాచ్ వర్క్స్‌తో పాటు పెయింటింగ్స్, టాయిలెట్స్ పనులు చేయించారు. విద్యార్థుల కోసం డ్యుయల్ డెస్క్ బెంచీలు, గ్రీన్ బోర్డులను ఏర్పాటు చేశారు. మండలంలోని 59 పాఠశాలలకు గాను మన ఊరు – మన బడి పథకం కింద అభివృద్ధి చేసేందుకు 20 పాఠశాలలు ఎంపికయ్యాయి. వీటిలో బీబీగూడెం, బీమ్లాతండా, బి.చందుపట్ల, చివ్వెంల, దురాజ్‌పల్లి, గుంపుల, గుంజలూరు, ఖాసీంపేట, కుడకుడ, మోదిన్‌పురం, రామ్‌కోటితండా, తిరుమలగిరి, వల్లభాపురం, వాల్యతండా, వట్టిఖమ్మంపహాడ్, కోమటికుంట, ఉండ్రుగొండ ప్రాథమిక పాఠశాలలతో పాటు, చివ్వెంల, జి.తిరుమలగిరి, కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. మన ఊరు–మన బడి పథకం ద్వారా రూ.2.46 కోట్ల వ్యయంతో పాఠశాలల్లో పనులు చేపడుతున్నారు. చివ్వెంల, గుంపుల, ఖాసీంపేట, జి.తిరుమలగిరి, గుంజలూరు గ్రామాల్లో పనులు పూర్తి కాగా, మిగిలిన గ్రామాల్లోని పాఠశాలల్లో పనులు నిర్మాణ దశలో ఉన్నాయి.

కొత్తగా తయారు చేశారు



గతేడాది పాఠశాలకు ఇప్పటికి చాలా తేడా వచ్చింది. పాఠశాలలో ఉన్న సమస్యలను తీర్చి కొత్తదనాన్ని తెచ్చారు. క్లాస్ రూంలో డ్యూయల్ డెస్క్ బెంచీలు బాగున్నాయి. గతంలో నీటి సమస్య ఉండేది. ఇప్పుడు ట్యాంకు ఏర్పాటు చేసి నల్లాలు బిగించారు. టాయిలెట్స్ కూడా నిర్మించారు.

– భానుశ్రీ , 5వ తరగతి, చివ్వెంల

మెరుగైన విద్యను అందిస్తున్నాం



ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు దీటుగా విద్యాబోధన చేస్తున్నాం. విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్ మీడియం ఉన్నాయి. ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, దుస్తులతో పాటు రుచికరమైన భోజనం అందిస్తుంది. పాఠశాలలో మంచి ఉత్తీర్ణత, ఫలితాలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాం.

– తీకుళ్ల సాయిరెడ్డి, హెచ్‌ఎం, పీఎస్, చివ్వెంల

నాణ్యతా ప్రమాణాలు లోపించిన సీసీ రోడ్లు

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వ వార్డుల్లో సీసీ రోడ్లను నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా వేశారని జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య ఆరోపించారు. ఈ మేరకు సోమవారం సూర్యాపేటలో అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. పనులు జరుగుతున్నప్పుడు సంబంధిత అధికారులు కూడా ఉండటం లేదని తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లేకున్నా అధికారులు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడం లేదని తెలియజేశారు.

ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోవాలి

దురాజ్‌పల్లి : అలుగు నీరు పారే కాల్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని చివ్వెంల మండలం గుంజలూరు గ్రామ రైతులు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ఎస్.వెంకట్రావుకు వినతిపత్రం అందించారు. గ్రామంలో పెద్ద చెరువు పూర్తి స్థాయిలో నిండినప్పుడు అలుగు నీరు కాల్వ ద్వారా కిందకు వెళ్తుంటాయని తెలిపారు. కానీ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి కొనకంటి అశోక్ చెరువు అలుగు భూమిని ఆక్రమించి నీరు వెళ్లకుండా అడ్డుకట్ట వేశాడని, దీంతో నీరంతా పంట పొలాల్లోనే నిలుస్తోందని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆక్రమణకు గురైన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని, అలుగు నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు దేవరం పెద వెంకట్‌రెడ్డి, పరశురాములు, మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్య, శ్రీనివాస్, అశోక్, వీరయ్య, నాగయ్య, అంభయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.



పొలాల్లో నిర్మించిన అడ్డుకట్ట తొలగించాలని కోరుతున్న గుంజలూరు రైతులు

అక్రమంగా భూ పట్టా చేసుకున్న వారిపై..

దురాజ్‌పల్లి : తన తల్లి నుంచి వారసత్వంగా రావాల్సిన భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని గరిడేపల్లి మండలం రాయినిగూడేనికి చెందిన గుండు బుచ్చిబాబు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ఎస్.వెంకట్రావుకు వినతిపత్రం అందించారు. తన తల్లి పేరున రాయినగూడెం రెవెన్యూ పరిధిలో ఎకరం భూమి ఉండగా ఆరుగురు అన్నదమ్ములము సమానంగా పంపిణీ చేసుకోవాల్సి ఉందని అన్నారు. ఈ మేరకు పెద్దమనుషుల సమక్షంలో ఒప్పంద పత్రం కూడా రాసుకున్నామని తెలిపారు. కానీ చిన్నతమ్ముడైన గుండు హనుమంతు తహసీల్దార్‌ను ఆర్థిక ప్రలోభాలకు గురిచేసి అక్రమంగా భూమి పట్టా చేసుకున్నాడని అన్నారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించారని, వెంటనే విచారణ చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించినట్లు తెలిపారు.

ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలి

సూర్యాపేట రూరల్ : గ్రామాల్లో ప్రజలు మురుగు నీరు రోడ్లపైకి రాకుండా ప్రతి ఇంట్లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కేటీ అన్నారం గ్రామంలో వీధి చివర ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సోక్‌పిట్ (ఇంకుడు గుంత)ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకన్న, ఈసీ రమేష్ పాల్గొన్నారు.

నేడు చలో రాజ్ భవన్

సూర్యాపేటటౌన్ : నూతన జాతీయ విద్యావిధానం 2020ను రద్దు చేయాలని ఆగస్టు 1న 'చలో రాజ్ భవన్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ తెలిపారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం తీసుకొస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అజయ్, నాని, గోపి వినయ్, రాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సొంత జిల్లాలో నిర్వహించాలి

సూర్యాపేటటౌన్ : గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షలను అభ్యర్థుల సొంత జిల్లాల్లోనే నిర్వహించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. వేరే జిల్లాల్లో నిర్వహించడం వల్ల అభ్యర్థులు సకాలంలో చేరుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులకు 4 పరీక్షలకు ఒకే పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

ఆత్మకూర్ (ఎస్) : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై గేదె మృతి చెందిన సంఘటన కందగట్ల గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. కందగట్లలోని రాజబోయిన శ్రీనివాస్ యాదవ్‌కు చెందిన గేదె మేత మేస్తూ గ్రామానికి సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లింది. ఈ క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్ వైర్‌కు తగలడంతో విద్యుదాఘాతం ఏర్పడి గేదె మృతి చెందింది. దీని విలువ రూ.50వేలు ఉంటుందని బాధితులు తెలిపారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నూతనకల్ : దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్ రెడ్డి అన్నారు. రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్, పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. 500మంది విద్యార్థులకు మొత్తం రూ. 2.50లక్షలు విలువ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దామెర శ్రీనివాస్, సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, మండల విద్యాధికారి రాములు నాయక్, ఎస్‌ఎంసీ చైర్మన్ పిట్టల కళమ్మ, పూర్వ విద్యార్థులు ముక్తాదర్, చురుకంటి పవన్‌రెడ్డి, సూది శేఖర్‌రెడ్డి, గోరుగంటి లీలా, చురుకంటి లింగారెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు జ్యోతిరెడ్డి, రాజగోపాల్, సురేష్‌గుప్తా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

పలువురికి ఆర్థిక సహాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తిరుమలగిరి : మండల కేంద్రానికి చెందిన పేద విద్యార్థికి పై చదువుల కోసం సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మందడి పద్మావతి మాట్లాడారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌యాదవ్, కె.వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రాంబాబు, రామచంద్రు గౌడ్, కాలియా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కళాకారుడి కుటుంబానికి సాయం..

అర్వపల్లి : జాజిరెడ్డిగూడేనికి చెందిన ప్రజానాట్య మండలి సీనియర్ కళాకారుడు పగిడిమర్రి రాజు ఇటీవల చెరువులో పడి మృతి చెందాడు. దీంతో ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు తాడోజు వాణి శ్రీకాంత్‌రాజు సోమవారం మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. అలాగే ఫౌండేషన్ తరఫున రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ బైరబోయిన సైదులు, ఫౌండేషన్ సభ్యులు కోమటి సోమయ్య, నర్సింగ వెంకటేశ్వర్లు, రవి, నరహరి, బాబూరావు, కృష్ణమూర్తి, విజయ్ పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన కొమిరె అల్లయ్య ఇటీవల దాడిలో గాయపడి మృతి చెందాడు. ఈ సందర్భంగా సోమవారం మృతుడి చిత్రపటానికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్ రాజ్ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి బీఎస్పీ నాయకులు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అందే సంజీవ, ఎర్ర యాకోబు, గోడ బాలస్వామి, మాగి అన్వేష్, అందే బాలరాజు, చుక్క సురేష్, దాసరి శ్రావణ్‌కుమార్, రమేష్, మామిడి సైదులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలను వేయించాలి

అర్వపల్లి : ప్రభుత్వం పశువులకు ఉచితంగా అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. కుంచమర్తిలో సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ పాల్గొన్నారు.

నాగారం : రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు, ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. సోమవారం ఫణిగిరిలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాఖ తుంగతుర్తి సహాయ సంచాలకుడు డాక్టర్ బి.రవిప్రసాద్, మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి పాల్గొన్నారు.

తిరుమలగిరి : గాలికుంటు వ్యాధి నివారణకు గేదెలకు, ఆవులకు టీకాలు వేయించాలని తిరుమలగిరి పశు వైద్యాధికారి సీహెచ్.రజిత కోరారు. సోమవారం తిరుమలగిరిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ మహేందర్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అన్నారు. సోమవారం వెలుగుపల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, సర్పంచ్ మామిడి వెంకన్న, ఎంపీటీసీ మట్టపల్లి కవిత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సీతయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి ఆసిఫా, సర్పంచ్ దామెర్ల వెంకన్న అన్నారు. సోమవారం గోరెంట్లలో పశువులకు టీకాలు వేశారు.

జీపీ కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

పెన్‌పహాడ్ : గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం సమ్మెలో భాగంగా తహసీల్దార్ శేషగిరిరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు రణపంగ వెంకన్న, నకిరేకంటి నర్సయ్య, ఎల్లమ్మ, మట్టయ్య, రవి, ఏడు కొండలు, శ్రీను, రమణయ్య, నాగరాజు, సైదులు పాల్గొన్నారు.

26వ రోజుకు చేరిన సమ్మె

తిరుమలగిరి : 26 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం జీపీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం 26వ రోజు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు బక్కయ్య, నాగయ్య, రాజు, శోభ, సైదులు, నాగన్న, మహేష్, రమేష్, సైదమ్మ, ప్రభ, కమాన్, సుధాకర్, యాకయ్య, రాజు బద్రు, భిక్షం పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు మల్లెపాక కృష్ణ కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి మారయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దిలీప్, శక్రు, నాగరాజు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి..

నూతనకల్ : గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు రూ. 20వేలకు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్‌ల సంఘం జిల్లా నాయకుడు నకిరేకంటి శంభయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ వర్కర్లు నిర్వహిస్తున్న సమ్మెలో సోమవారం పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కబడ్డీ ఆడుతూ నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు

చివ్వెంల : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి, వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెలో సాగర్, కృష్ణ నాయక్, ఈదయ్య, గోపాల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ ఆడి నిరసన

అర్వపల్లి : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 26వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా జీపీ కార్మికులు అర్వపల్లిలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కబడ్డీ ఆడుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్, చెరుకు శంకర్, యాకూబ్, ప్రవీణ్, బాషమియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాస్తారోకోను జయప్రదం చేయాలి

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో ఈ నెల 3న తిరుమలగిరిలో నిర్వహించే రాస్తారోకోను జయప్రదం చేయాలని డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ కోరారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పూర్తవుతున్నా నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, కందుకూరి కొండయ్య, సట్టు నర్సయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో మాట్లాడుతున్న అఖిల్‌కుమార్

కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు



తుంగతుర్తిలో కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

తుంగతుర్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అద్దంకికి చెందిన న్యాయవాది విఠల్‌బాబును హత్య చేయడాన్ని నిరసిస్తూ సోమవారం తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జిల్లా కుమారస్వామి మాట్లాడారు. న్యాయవాదులను హత్య చేయడం సరికాదన్నారు. విఠల్ బాబును హత్యను చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తాళ్లపల్లి సత్యనారాయణ, అన్నెపర్తి జ్ఞానసుందర్, రణధీర్, హరిచరణ్, రాజారాం, సతీష్, ప్రతాప్, నాగరాజు, రవి, అనిల్‌కుమార్, వజీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ ఆమ్ ఆద్మీ పార్టీని తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న నరేష్

భానుపురి : రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ గడపగడపకూ పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ కల్లేపల్లి నరేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పార్టీ సభ్యత్వాలను ముమ్మరంగా చేపట్టాలన్నారు. రానున్న ఎన్నికల్లో సూర్యాపేట శాసనసభ్యుడిగా ఆమ్ ఆద్మీ పార్టీ వ్యక్తి గెలిచేలా కృషి చేయాలన్నారు. అనంతరం పలువురిని పార్టీ నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ ఎండీ అఫ్జల్ సూచన మేరకు జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దాసరి వెంకన్న, కార్యదర్శిగా చందా రవికుమార్, మహిళా అధ్యక్షురాలిగా చింతమల్ల కళ్యాణి, నియోజకవర్గ అధ్యక్షురాలిగా శ్రీలత ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కొచ్చర్ల ప్రసాద్, మధు పాల్గొన్నారు.

సోయం బాపూరావు వ్యాఖ్యలు సిగ్గుచేటు

ఆత్మకూర్ (ఎస్) : బంజారా గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలంటూ ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని తెలంగాణ బంజారా ఎంప్లాయీస్ సేవాసంఘ్ (టీబీ ఈఎస్‌ఎస్) జిల్లా అధ్యక్షుడు గుగులోతు సోమనినాయక్ అన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదిలాబాద్ ఎంపీని బీజేపీ నుంచి తొలగించాలన్నారు. అనంతరం పలువురికి సంఘం సభ్యత్వాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్సూర్ నాయక్, ధారాసింగ్, శంకర్ నాయక్, రవీందర్ నాయక్, బాబురావు, చందు నాయక్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో సభ్యత్వాలు ఇస్తున్న నాయకులు

లచ్చిరాం సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

మద్దిరాల : సీపీఎం సీనియర్ నాయకుడు, తెలంగాణ సాయుధ పోరాటయోధుడు బానోతు లచ్చిరాం నాయక్ పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ శాసన సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. సోమవారం చౌళ్లతండాలో లచ్చిరాం సంతాపసభలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు లచ్చిరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లచ్చిరాం కుటుంబానికి సీపీఎం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి, సీపీఎం జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి, కోట గోపి, మట్టిపెల్లి సైదులు, బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, జిల్లాపల్లి నరసింహారావు, వెల్పుల వెంకన్న, ముల్కలపల్లి రాములు, రాంబాబు, కుమార్, ఉప్పలయ్య, కల్లెపల్లి భాస్కర్, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ వాణి శ్రీకాంత్‌రాజ్, బీఆర్‌ఎస్ నాయకులు మల్లు కపోత్తంరెడ్డి, తాటికొండ సీతయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనలో ముందంజ

సూర్యాపేట : సూర్యాపేట పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించటంలో సూర్యాపేట మున్సిపాలిటీ ముందు ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడారు. పట్టణంలో జరిగే వివిధ అభివృద్ధి పనుల్లో పాలక మండలి సభ్యుల పేర్లు పెట్టేలా చూడాలని అన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్లు, సీసీ దుర్గా ప్రసాద్, డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

సేవా కార్యక్రమాలే లక్ష్యం

నూతనకల్ : సమాజాభివృద్ధి కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించడమే ఆరాధ్య ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఫౌండేషన్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా సహాయ, సహకారాలు అందించడమే ఫౌండేషన్ ఉద్దేశమని తెలిపారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. ఫౌండేషన్ మండల అధ్యక్షుడిగా మాచనపల్లి గ్రామానికి చెందిన సురుగు రామచంద్రుగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆరాధ్య ఫౌండేషన్ యూత్ కమిటీ ఎన్నిక

నాగారం : ఆరాధ్య ఫౌండేషన్ మండల యూత్ కమిటీని నాగారంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా చిప్పలపల్లి భార్గవ్, ఉపాధ్యక్షుడిగా ఓర్సు విజయ్, ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ కిరణ్, కార్యదర్శిగా చింతకుంట్ల సురేష్, కోశాధికారిగా ఏలేందర్, గౌరవ సలహాదారులుగా వీరు, ఎస్.నరేష్, కార్యవర్గ సభ్యులుగా యశ్వంత్, మధనాచారి, ఎస్.రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజ్ వాణిశ్రీకాంత్‌రాజ్ నూతన కమిటీ సభ్యులకు నియామకపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు మధు, పార్ల నాగరాజు, ప్రసన్న, చాగంటి రాజు, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం

సూర్యాపేటటౌన్ : రానున్న రోజుల్లో కబడ్డీ అసోసియేషన్‌ని బలోపేతం చేసి రాష్ట్రంలోనే జిల్లాను కబడ్డీలో ముందుస్థానంలో నిలిపేలా కృషి చేస్తామని కార్యదర్శి నామ నరసింహారావు అన్నారు. సోమవారం పట్టణంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, శివ నాగిరెడ్డి, ఇమామ్, ప్రదీప్, వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

2న రెడ్‌క్రాస్ ఎన్నికలు

కోదాడ : కోదాడలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆగస్టు 2న ఉదయం 11 గంటల నుంచి కోదాడ యూనిట్ రెడ్‌క్రాస్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ యూనిట్‌లో సభ్యులుగా ఉన్న వారు ఈ ఎన్నికల్లో పాల్గొనవచ్చని తెలిపారు.